


# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ, 10వ డివిజన్లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి, ఉప్పల్ డిపో పరిసర ప్రాంతాల్లోని వివిధ కాలనీలు, పార్టీ కార్యాలయాలు, పార్కుల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. చిన్నారులు, మహిళలు, యువత, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ**

10వ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మాజీ మేయర్ కార్యాలయం సమీపంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉప మేయర్ పుర్ర శివకుమార్ గౌడ్తో పాటు

## మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్

- ముువ్వన్నెల జెండాలతో మార్మోగిన పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లు
- ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని నాయకులు పిలుపునిచ్చారు.

**పంచవటి కాలనీలో ఘనంగా వేడుకలు**

9వ వార్డు పరిధిలోని పంచవటి కాలనీ రోడ్ నంబర్ 1లో సుభాష్ నాయక్ కార్యాలయం సమీపంలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఉమామహేశ్వరరావు, వార్డు పర్యవేక్షకుడు సాయి కుమార్, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు.

**అమ్మ ఒడి అనాథాశ్రమం వద్ద ప్రత్యేక కార్యక్రమం**

అమ్మ ఒడి అనాథాశ్రమం సమీపంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనాథాశ్రమంలోని చిన్నారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

**సుదర్శన్ నగర్ కాలనీ పార్కు వద్ద జెండా ఆవిష్కరణ**

సుదర్శన్ నగర్ కాలనీ పార్కు స్థలం వద్ద అధ్యక్షుడు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాలనీ పెద్దలు, సభ్యులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం దేశభక్తి గీతాలను ఆలపిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**శ్రీ సాయి నగర్ కాలనీలో ఉత్సాహంగా వేడుకలు**

శ్రీ సాయి నగర్ కాలనీ తూర్పు పార్కు వద్ద కాలనీ అధ్యక్షుడు శ్రీకృష్ణ కాంత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాలనీ సభ్యులు, కాలనీవాసులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు సమాజ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని వక్తలు పేర్కొన్నారు. కాలనీలో ఐక్యతను పెంపొందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**దక్షిణ పంచవటి కాలనీలో ఘనంగా జెండా ఆవిష్కరణ**

దక్షిణ పంచవటి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సుబ్బారావు నేతృత్వంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, దేశ అభివృద్ధి కోసం బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని నాయకులు సూచించారు.

**దేశభక్తి నినాదాలతో మార్మోగిన కాలనీలు**

9వ, 10వ డివిజన్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగాయి. పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కాలనీవాసులు కుటుంబ సమేతంగా కార్యక్రమాలకు హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములయ్యారు. స్వాతంత్ర్యం సాధించేందుకు మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొత్తంగా మేడిపల్లి, ఉప్పల్ డిపో పరిసర ప్రాంతాల్లోని పలు కాలనీలలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# రావుస్ ఇంటర్నేషనల్ లో దేశభక్తి ఉత్సాహంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** గుల్మోహర్ పార్క్‌లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రావుస్ విద్యా సంస్థల చైర్మన్ పోల్సాని ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రసంగాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశ స్వాతంత్ర్య ప్రాముఖ్యతను విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పోల్సాని ప్రభాకర్ రావు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ




అభివృద్ధిలో విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా




నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి వారి ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవం ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.సంస్థ అధ్యక్షులు నరసింహ చారితో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ స్థాయి, సమాజ సేవా కార్యక్రమాల ఘనతపై లయన్స్ క్లబ్ సేవల గురించి విషదీకరించారు. ముఖ్య అతిధిగా జోనల్ చైర్ పర్సన్ నాదం గౌడ్ పాల్గొనగా, కార్యదర్శి మేకల మల్లేశం, క్లబ్ సభ్యులు,స్థానిక ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభాన్ని ఉత్సాహవంతంగా నిర్వహిస్తూ జాతీయ గీతం పాడి జెండా అధిష్టానం జరిగింది. కార్యదర్శి మేకల మల్లేశం తన ప్రసంగంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే పలు కార్యక్రమాలను నిర్వహించే బాధ్యతపై చర్చించారు.జోనల్ చైర్ పర్సన్ నాదంగౌడ్ ప్రత్యేకంగా సామాజిక సేవ కార్యక్రమాల మీద క్లబ్ చేసిన విధానాలను, రాబోయే కార్యకలాపాల కార్యనిర్వాహక యోజనలను వివరించారు. ఈ కార్యక్రమంలో కబ్




కోశాధికారి బాలరాజు గౌడ్, ఉపాధ్యక్షులు మహేందర్, శారద గౌడ్, దుర్గ,సావిత్రి సందేశాలతో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవానికి మరింత హారం చేకూర్చారు.కార్యక్రమం ముగింపులో సాంస్కృతిక ప్రదర్శనలు, స్వచ్ఛత సామాజిక సంకల్ప పథకాలపై క్లబ్ సభ్యుల వ్యాఖ్యలతో ముగించారు.

# జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



**జగద్గిరిగుట్ట, రాజముద్ర న్యూస్:** దేశవ్యాప్తంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా జగద్గిరిగుట్ట, దేవమ్మ బస్తీలోని గణేష్ మండపం ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవమ్మ బస్తీ ప్రెసిడెంట్ కూర బసవేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బసవేశ్వర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుని, దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో యువత చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ జనరల్ సెక్రెటరీ రాంపల్లి మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ 280 డివిజన్ అధ్యక్షుడు రుద్ర, అశోక్, ముత్యాల యాదగిరి, బస్తీ పెద్దలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జెండావిష్కరించిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్**




**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వడ్డేమాను సుందర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజ అభివృద్ధిలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, కార్యవర్గ సభ్యులు భూషా గణేష్, జక్కు భగీరథ్ రెడ్డి, మరాటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్. డిజీ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మాదాపూర్, రాజముద్ర న్యూస్ :** ఎస్.ఆర్. డిజీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన అరుణ రెడ్డి, డీ.జీ.ఎం. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో అలరించారు. ఈ సందర్భంగా గిర్వాణి జోనల్ ఇంచార్జి, ప్రిన్సిపాల్ ఆర్చన, ఏ.జీ.ఎం. గ్రామజీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిల్వర్ రిడ్జ్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** పీర్జాదిగూడలోని సిల్వర్ రిడ్జ్ స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చంద్రకాంత రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

